News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :321 | ఖమ్మం | గురువారం జనవరి 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## హ్యాపీ న్యూ ఇయర్


కొత్త ఏడాదికి ప్రపంచ దేశాలు ఘనంగా వెల్కమ్ చెప్పాయి. న్యూఇయర్ సంబురాలు మిన్నంటాయి. బ్యాంకాక్ లోని ఛావో ప్రాయా నదీ తీరం బాణసంచా ప్రదర్శనలతో ఇలా వెలుగులు విరజిమ్మింది.




ఈ కొత్త సంవత్సరం మీ కలలన్నింటినీ నిజం చేయాలని కోరుకుంటూ... మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026

హ్యాపీ న్యూ ఇయర్ 2026

## 2026లోనైనా మంచి పాలన అందించండి



దిల్లీ: భాజపా పాలనలో 2025లో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బెంగళూరులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మరోవైపు- 2025కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ కమలదళంపై 'ఎక్స్'లో ఖర్గే విమర్శలతో విరుచుకుపడ్డారు. ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ,

వివరాలు 2లో..



## ఉద్యమకారులను ఉరికిచ్చి కొడ్తమన్నరు

### బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ వ్యతిరేకుల పెత్తనం

### సెక్రటేరియేట్‌కు వెళ్తే ఇక్కడేం పని అని బెదిరించిండ్రు

- ఈ ప్రభుత్వమైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలె
- 250 గజాల ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలె
- ఇంటి స్థలాల కోసం అన్ని జిల్లాల్లో ఉద్యమం
- కమిటీల పేరుతో కాలయాపన వద్దన్న ఎమ్మెల్సీ

వివరాలు 2లో..

### 12 వందల మంది అమరులైతే 540 మందికే లబ్ధి

రాష్ట్రంలో 12 వందల మంది అమరులైతే 540 మంది కి మాత్రమే మేలు జరిగిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.. ఎంతో మంది అమరవీరుల కుటుం బాల వారు వచ్చి వారి బాధలు తనకు చెప్పారన్నారు. 12 ఏళ్లలో ఎంతో మంది ఉద్యకారులు చనిపోయారని, హాస్పిటల్ లో చేరితే వారికి సాయం కూడా చేయలేదని అన్నారు. నిజమైన ఉద్యకా రుల కుటుంబాలు ఎంతో దారుణమైన పరిస్థితులు ఎదుర్కొన్నారన్నా రు. తెలంగాణ వ్యతిరేకులు ఉద్యమపార్టీలో చేరారని ఆరోపించారు. ఉద్యమకారులపైనే పెత్తనం చెలాయిస్తూ కేసులు పెట్టారని గుర్తు చేశారు.




## 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు వెల్లడి
- అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి
- ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్ష

వివరాలు 2లో..

## సంస్కరణ.. ఆచరణ.. రూపాంతరీకరణ

### 'ప్రగతి' మంత్రం ప్రబోధించిన మోదీ



దిల్లీ: సంస్కరణ, ఆచరణ, రూపాంతరీకరణలే ప్రగతి మంత్రాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ నొక్కి చెప్పారు. ప్రధానమైన ప్రభుత్వ ప్రాజెక్టుల అమలును సమీక్షించేందుకు ఏర్పాటైన డిజిటల్ పరిపాలక వేదిక- "ప్రొయాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్" (ప్రగతి) 50వ సమావేశానికి

వివరాలు 2లో..

## ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో కొత్త సంవత్సర వేడుకలు



హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో నూతన సంవత్సరం వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ దంపతులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఖలీదా జియాకు కన్నీటి వీడ్కోలు...

### అంత్యక్రియలకు పోటెత్తిన జనం, హాజరైన మంత్రి జైశంకర్

- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా అంత్యక్రియలు పూర్తి
- అంతిమయాత్రకు పోటెత్తిన వేలాది మంది అభిమానులు, ప్రజలు
- భారత్ తరపున హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్
- ప్రధాని మోదీ సంతాప లేఖను ఖలీదా కుమారుడికి అందజేత
- అనారోగ్యంతో 80 ఏళ్ల వయసులో మంగళవారం కన్నుమూత
- బంగ్లాదేశ్‌లో మూడు రోజుల సంతాప దినాలు ప్రకటించిన ప్రభుత్వం



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) చైర్‌పర్సన్ బేగం ఖలీదా జియా అంత్యక్రియలు బుధవారం ఢాకాలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఆమెకు కడసారి వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అభిమానులు, ప్రజలు తరలిరావడంతో

వివరాలు 2లో..

## గ్రేటర్ పరిధిలో జిల్లాల పునర్విభజన

### రాజధానిలో మరో జిల్లా ఏర్పాటుకు సన్నాహాలు




హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్,

వివరాలు 2లో..

## ఏపీ తలపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకున్నాం

### గోదావరి జలాల అక్రమ తరలింపునకు అంగీకరించం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పోలవరం ప్రాజెక్టు ఆధారిత విస్తరణ ద్వారా గోదావరి నదీ జలాల్ని అక్రమంగా తరలించేందుకు ఏపీ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను అడ్డుకుని... తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు పరిపాలనపరమైన, న్యాయపరమైన చర్యలు చేపట్టామని నీటిపారుదలశాఖ మంత్రి

వివరాలు 2లో..

# ఉద్యమకారులను ఉరికిచ్చి కొడ్తమన్నరు

- మొదటి పేజి తరువాయి

సెక్రటేరియేట్ కు వెళ్తే మనల్నే ఇక్కడ ఏం పని అంటూ అవమానించారన్నారు. ఉద్యమకారులను ఉరికిచ్చి కొడుతామని కూడా బెదిరించారని అన్నారు. తెలగాణ ఉద్యమకారులతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కరీంనగర్ లో భూపోరాటానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల జాగా ఇవ్వాలనే డిమాండ్ తో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారు. ఉద్యమకా రులు ఎక్కడికక్కడ భూములు ఆక్రమించు కోవాలని పిలుపునిచ్చారు. కొట్లాడితేనే 250 గజాలా జాగా వస్తుందన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తే సహించబోమన్నా రు. తెలంగాణ వచ్చాక కూడా ఉద్యమకారుల కు గౌరవం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ వ్యతిరేక శక్తులు కేసులు పెట్టాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని అన్నారు. కరీంనగర్ గడ్డ మీద ఏ పోరాటం చేసిన అది సక్సెస్ అవుతుందని, అందుకే ఇక్కడి నుంచి పోరాడుతున్నామని అన్నారు. ఒక్క కరీంనగర్ లో మాత్రమే కాదు

అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తామన్న 250 గజాల భూమి ఇచ్చే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. హైదరాబా ద్, రంగారెడ్డి జిల్లాల్లో విలువైన భూములు ఉంటాయని, కానీ అక్కడ కూడా వదలబోమ ని చెప్పారు. కడుపు మాడ్చుకొని కొట్లాడితే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యకారులకు మేలు చేస్తామని అధికారంలోకి వచ్చిందని తెలిపారు. అప్లికేషన్లు పెట్టుకోమన్నారని, ఇప్పుడు వారిపై కేసులు లేవంటున్నారని తెలిపారు. ఉద్యకారులంద రిపై కేసులు ఉంటాయా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసి ఎంతో మంది ఆగమయ్యారని, ఏ ఊరికి, జిల్లాకు వెళ్లినా అక్కడి ప్రజలు ఉద్యమకారులెవరో చెబుతా రని అన్నారు. వాళ్లు చెప్పిన వారికే ప్రభుత్వం ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని అన్నారు. ఇప్పుడు మళ్లీ కమిటీలు అంటున్నారని, వాటిని ఒప్పుకునేది లేదన్నారు. ఉద్యమకారుల ఫోరం ఇచ్చిన డేటా ప్రకారమే ఉద్యమకారులను గు ర్తించాలని కోరారు. ఆ డేటానే సీఎం కార్యాల యం ముందు పెడుదామని అన్నారు. ప్రభుత్వ పెద్దలు దిగి వచ్చే వరకు పోరాటం కొనసాగి స్తూనే ఉంటుందని చెప్పారు.

# ఏపీ తలపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకున్నాం

- మొదటి పేజి తరువాయి

ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల వాటాను, భవిష్యత్తు ప్రాజెక్టుల విషయంలో తీసుకున్న చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం సకాలంలో స్పందించడంతో ఏపీ ప్రతిపాదనలను కేంద్ర సంస్థలు తిరస్కరించాయని తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు వేయడం ద్వారా ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నట్లు మంత్రి బుధవారం ఓ ప్రకటనలో వివరించారు.

"పోలవరం-నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నాలు చేస్తోందని గుర్తించాం. ఆయా ప్రాజెక్టులు గోదావరి ట్రైబ్యునల్ ఉత్తర్వులకు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నిబంధనలకు విరుద్ధం. తొలుత ఆమోదించిన 80 టీఎంసీలకు మించి కృష్ణా బేసిన్‌కు తరలిస్తోందని... తెలిసిన వెంటనే 2025 జనవరి 22న జలశక్తి శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తి, పర్యావరణ శాఖలకు లేఖలు రాశాం. పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కృష్ణా, గోదావరి నదీ నిర్వహణ బోర్డులు, సీడబ్ల్యూసీ, కేంద్ర జలశక్తి వద్ద అభ్యంతరాలు తెలిపాం. దీంతో పర్యావరణ నిపుణుల కమిటీ వీటిని పరిశీలించి... అంతర్రాష్ట్ర వివాదాలు, ట్రైబ్యునల్ నిబంధనల ఉల్లంఘనలతోపాటు సీడబ్ల్యూసీ అనుమతులు లేవని ఏపీ ప్రతిపాదనను వెనక్కు పంపించింది. జులైలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కృష్ణా, గోదావరి బేసిన్‌లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం-బనకచర్లను ఎజెండాలో చేర్చడాన్ని వ్యతిరేకించింది.

అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం పోలవరం-నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టు పేరిట టెండర్లు పిలవడంతో అడ్డుకునేందుకు సుప్రీంకోర్టులో డిసెంబరు 16న పిటిషన్ దాఖలు చేశాం. పోలవరం-బనకచర్ల/పోలవరం-నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టులు లేదా పోలవరం ఆధారిత విస్తరణ ప్రాజెక్టుల పనులు, టెండరు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, కేంద్ర సంస్థలు అనుమతులు ఇవ్వకుండా ఆదేశించాలని అందులో కోరాం" అని వివరించారు.

# ఖలీదా జియాకు కన్నీటి వీడ్కోలు...

- మొదటి పేజి తరువాయి

మానిక్ మియా అవెన్యూ జనసంద్రంగా మారింది. ఈ అంత్యక్రియలకు భారత ప్రభుత్వం తరఫున విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ హాజరయ్యారు.ఢాకాలోని జాతీయ పార్లమెంట్ భవనం సమీపంలో ఉన్న మానిక్ మియా అవెన్యూలో ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్-ఎ-జనజా) నిర్వహించారు. అనంతరం, ఆమె భర్త, మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ సమాధి పక్కనే షేర్-ఎ-బంగ్లా నగర్‌లోని చంద్రినా ఉద్యాన్‌లో ప్రభుత్వ లాంఛనాలతో ఖననం చేశారు. ఈ కార్యక్రమానికి బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌తో పాటు పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవుల ప్రతినిధులు హాజరయ్యారు.అంతకుముందు, ప్రత్యేక విమానంలో ఢాకా చేరుకున్న జైశంకర్... ఖలీదా జియా కుమారుడు, బీఎన్పీ యాక్టింగ్ చైర్మన్ తారిక్ రెహమాన్‌ను కలుసుకున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పంపిన వ్యక్తిగత సంతాప సందేశాన్ని ఆయనకు అందజేశారు. భారత ప్రభుత్వం, ప్రజల తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు జైశంకర్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మంగళవారమే ఓ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే.గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఖలీదా జియా (80) మంగళవారం ఉదయం ఢాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె లివర్ సిర్రోసిస్, ఆర్థరైటిస్, డయాబెటిస్ వంటి పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బంగ్లాదేశ్‌కు తొలి మహిళా ప్రధానిగా ఆమె చరిత్రకెక్కారు. మూడుసార్లు ప్రధానిగా ఆమె సేవలందించారు.ఖలీదా జియా మృతికి సంతాపంగా బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వం మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. బుధవారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ సెలవు దినంగా పాటించారు. అంత్యక్రియల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఢాకాలో సుమారు 10,000 మంది సైనికులతో సహా భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

# 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# గ్రేటర్ పరిధిలో జిల్లాల పునర్విభజన

- మొదటి పేజి తరువాయి

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం.

**హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు...**

హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది.

**అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర్ణయం పెండింగ్**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

**రంగారెడ్డి... రెండు జిల్లాలుగా...**

రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నారు. సెన్సస్-2027లో భాగంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశవ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి మాసాంతంలోపే పునర్విభజన ప్రక్రియను చేపట్టనున్నామని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు తెలిపారు.

# 2026లోనైనా మంచి పాలన అందించండి

- మొదటి పేజి తరువాయి

అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను తన సుదీర్ఘ పోస్టులో ప్రస్తావించారు. ఎంజీనరేగాను రద్దు చేయడం ద్వారా కోట్ల మంది పేదల జీవనాధారాన్ని ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. సరైన సన్నాహాలు లేకుండా, బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎన్నికల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియతో కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం తలెత్తిందని విమర్శించారు.

**స్పష్టమైన సంస్కరణల ఫలితం: భాజపా**

ఖర్గే విమర్శలపై భాజపా దీటుగా స్పందించింది. మోదీ సర్కారు చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితంగానే భారత్ ప్రపంచంలోకెల్లా నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు.

# సంస్కరణ.. ఆచరణ.. రూపాంతరీకరణ

- మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బుధవారం అధ్యక్షత వహించి ప్రసంగించారు. దశాబ్ద కాలంలో దాదాపు 85 లక్షల కోట్ల విలువచేసే ప్రాజెక్టులను సమీక్షించిన ఈ వేదిక 50 సార్లు సమావేశం కావడం అపూర్వమని, సంస్కరణ గతిని కొనసాగించడంలో ఇదెంతో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. పెండింగు ప్రాజెక్టులను దీని కారణంగానే పూర్తి చేయగలిగామని తెలిపారు. సహకారాత్మక సమాఖ్య స్ఫూర్తికిది ప్రతీక అన్నారు. రహదారులు, రైల్వే, విద్యుత్తు, జల వనరులు, బొగ్గు రంగాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను మోదీ సమీక్షించారు. పీఎంశ్రీ పథకం అమలును జాగ్రత్తగా పర్యవేక్షించాలని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. రెండో దశ సంస్కరణలు ఎలా ఉండాలో తెలియజేశారు. సరళీకరణ కోసం సంస్కరణ, ఫలితాలు సాధించడానికి కార్యకుశలత, ప్రభావం చూపేలా పరిణామం అన్నవి మూల సూత్రాలన్నారు. సమయం, వ్యయం, నాణ్యతలు ప్రాజెక్టుల అమలు పనితీరులో అంతర్భాగం కావాలన్నారు. అనేక ప్రాజెక్టులు దశాబ్దాలపాటు పెండింగులో ఉన్నాయని, 'ప్రగతి' వేదిక కారణంగా అవి పురోగతి సాధించగలిగాయని మోదీ తెలిపారు.

# 2014లో సముద్రంలో కూలిన మలేసియా విమానం ఎంహెచ్-370.. మళ్లీ అన్వేషణ

**కౌలాలంపూర్‌లో మీడియా సమావేశంలో వెల్లడించిన ప్రధాని నజీబ్ రజాక్**

**ఉపగ్రహ సమాచారం ఆధారంగా శకలాల కోసం అన్వేషణ ప్రారంభిస్తున్నట్లు వెల్లడి**

**మిషన్ కోసం 'ఆర్మడ' నౌక సెర్చ్ ఏరియా ప్రాంతానికి వచ్చిందన్న మంత్రి**




మలేషియా విమానం ఎంహెచ్ 370 పదకొండేళ్ల క్రితం, 2014 మార్చి 8న దక్షిణ హిందూ మహాసముద్రంలో కూలిపోయిన విషయం విదితమే. ఈ విమానం ఆచూకీ కోసం మలేషియా మరోసారి అన్వేషణ ప్రారంభించింది. ఈ మేరకు కౌలాలంపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో మలేషియా ప్రధాని నజీబ్ రజాక్ ఈ ప్రకటన చేశారు. ఉపగ్రహ సమాచారం ఆధారంగా శకలాల కోసం అన్వేషణ కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.239 మందితో కూడిన మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 సముద్రంలో కూలిపోయి దశాబ్దం పైగా గడిచిన అనంతరం, ఇప్పుడు మరోసారి గాలింపు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ మిషన్ కోసం 'ఆర్మడ' నౌక ఆస్ట్రేలియాలోని పెర్త్ సమీపంలోని క్వినానా యాంకరేజ్ నుంచి బయలుదేరి సెర్చ్ ఏరియాకు చేరుకున్నట్లు మలేషియా రవాణా మంత్రి వెల్లడించారు.2014లో సముద్రంలో కూలిన ఈ విమానంలో ఐదుగురు భారతీయులు, పలువురు ఎయిర్‌లైన్స్ సిబ్బంది సహా 239 మంది ఉన్నారు. బోయింగ్ సంస్థ రూపొందించిన ఈ విమానం గల్లంతై పదేళ్లు దాటినా ఇప్పటికీ మిస్టరీగానే ఉండిపోయింది. ఈ నేపథ్యంలో మరోసారి అన్వేషణ ప్రారంభిస్తున్నట్లు మలేషియా ప్రకటించింది.

# భారత్‌లో ఇప్పుడు బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య ఎంతో తెలుసా?

భారత డిజిటల్ రంగంలో చారిత్రక మైలురాయి నమోదైంది. దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య 100 కోట్ల (1 బిలియన్) మార్కును అధిగమించింది. ఈ విషయాన్ని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ బుధవారం అధికారికంగా వెల్లడించింది. గత దశాబ్ద కాలంలో ఇంటర్నెట్ విస్తరణ ఎంత వేగంగా జరిగిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.గత పదేళ్లలో భారత్‌లో బ్రాడ్‌బ్యాండ్ వినియోగం ఆరు రెట్ల కంటే ఎక్కువగా పెరిగింది. 2015 నవంబర్ నాటికి దేశంలో కేవలం 13.15 కోట్ల మంది బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు ఉండగా.. 2025 నవంబర్ నాటికి ఆ సంఖ్య రికార్డు స్థాయిలో 100.37 కోట్లకు చేరింది. స్మార్ట్‌ఫోన్ల వాడకం పెరగడం, డేటా చౌకగా లభించడం ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.మరోవైపు, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) కూడా ఇంటర్నెట్ చందాదారుల సంఖ్య పెరిగింది. జూన్ నాటికి 100.28 కోట్లుగా ఉన్న మొత్తం ఇంటర్నెట్ వినియోగదారులు.. సెప్టెంబర్ నాటికి 1.49 శాతం వృద్ధితో 101.78 కోట్లకు చేరారు.

దేశంలో వైర్డ్ ఇంటర్నెట్ కంటే వైర్‌లెస్ ఇంటర్నెట్ (మొబైల్ డేటా) వాడేవారే ఎక్కువగా ఉన్నారు. మొత్తం చందాదారుల్లో సుమారు 97.33 కోట్ల మంది వైర్‌లెస్ సేవలు పొందుతుండగా... 4.44 కోట్ల మంది మాత్రమే వైర్డ్ ఇంటర్నెట్ వాడుతున్నారు. బ్రాడ్‌బ్యాండ్ వినియోగం పెరుగుతుండగా... నారోబ్యాండ్ వినియోగదారుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతోంది. అలాగే, వైర్‌లెస్ సేవల ద్వారా వచ్చే సగటు ఆదాయం (ఆర్పు) కూడా వార్షిక ప్రాతిపదికన 10.67 శాతం పెరిగినట్లు ట్రాయ్ నివేదిక పేర్కొంది.

## మండల ప్రజలకు కంచనంపల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.



సి కే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కజంగారెడ్డి.
మీడియాతో మాట్లాడుతూ కంచనపల్లి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినారు.

## సంగం గ్రామ ప్రజలకు వలిగొండ మండల ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలూ సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మాట్లాడుతూ పాత సంవత్సరంలో గడిచిపోయిన గుర్తులు గుర్తు చేసుకుంటూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించుకోవాలని మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినారు

## మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామ లో బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా యువకులు మంచి వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంచనపల్లి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రేసుబుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని యువకులు మండల ప్రజలు కొత్త సంవత్సరని ఆహ్వానించి మంచి వాతావరణంలో సెలబ్రేషన్ చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని.మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా యువకులు మండల ప్రజలు మంచి వాతావరణం లో సెలబ్రేషన్ చేసుకోవాలని మీడియా ద్వారా కోరుతూ శుభాకాంక్షలు తెలిపినారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- కల్లూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కల్లూరు : గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో నారాయణపురం నుండి పేరువంచ వరకు బిటి రోడ్డు, రూ. 4 కోట్లతో నారాయణపురం నుండి కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ నుండి రామకృష్ణపురం వరకు బిటి రోడ్డు, రూ. 7 కోట్లతో పేరువంచ నుండి కుప్పనకుంట్ల వరకు బిటి రోడ్డు, రూ. 2 కోట్లతో కొత్త నారాయణపురం నుండి ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనుకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు.
పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు.
రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.
ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, మండల తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## "అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. ఏప్రిల్ నుంచి రెండో విడత మంజూరు"

- ప్రజా ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి కల్లూరు మండలంలో రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సికె న్యూస్ ప్రతినిధి కల్లూరు : "రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడి సొంతింటి కలను ఈ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కల్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలుగు ప్రధాన బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తున్నామని వివరించారు. ఇప్పటికే తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, లబ్ధిదారులు నిర్మించుకునే ఇంటి స్థాయిని బట్టి ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని కీలక ప్రకటన చేశారు.
గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నారాయణపురం – పేరువంచ (రూ. 2 కోట్లు), నారాయణపురం– రామకృష్ణపురం (రూ. 4 కోట్లు), పేరువంచ – కుప్పనకుంట్ల (రూ. 7 కోట్లు), కొత్త నారాయణపురం – ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ (రూ. 2 కోట్లు) వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వంద శాతం ప్రతి పల్లెకు మౌలిక వసతులు కల్పించే వరకు విశ్రమించేది లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతన్నలకు రూ. 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేసి అండగా నిలిచామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు గురుకుల విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం పెంచి విద్యా రంగానికి పెద్దపీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకుబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, తహసీల్దార్ సాంబశివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలి...



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరగాలి
- పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కల్లూరు, విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.
పాఠశాల కలియతిరిగి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గతంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు తగ్గుదల వచ్చిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడంపై ప్రశ్నించారు.
విద్యార్థుల నమోదు, పాఠశాల అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖాధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లను పాఠశాల ను సందర్శిస్తూ, పాఠశాల అభివృద్ధి కి చర్యలు చెప్పట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రహరీ గోడ, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, రెండు నెలల్లో తిరిగి పాఠశాల సందర్శిస్తానని, అన్ని పనులు పూర్తి అవ్వాలని మంత్రి అన్నారు.
ఈ సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పిఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, కల్లూరు మండల విద్యాధికారిణి నివేదిత, తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# శ్రీ ఆదర్శలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.




చింతకాని : నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. 2025 కు వీడ్కోలు చెబుతూ... 2026 కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందమైన ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయనీలు పార్వతి, త్రివేణి, నాగదుర్గ, చందన, జాన్సీ, సుజిత, ఆదిలక్ష్మి, సుజాత, శోభ తదితరులు పాల్గొన్నారు.

## లింగరాజుపెల్లి ప్రజలకు మండల ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ బొడిగ లింగస్వామి మీడియాతో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా యువకులు మండల ప్రజలు మంచి వాతావరణం లో సెలబ్రేషన్ చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపినారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన వేములకొండ గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న వేములకొండ గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం మాట్లాడుతూ పాత సంవత్సరంలో గడిచిన గుర్తులు నెమరు వేసుకుంటూ కొత్త సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా యువకులు గ్రామ ప్రజలు మండల ప్రజలు మంచి వాతావరణంలో సంతోషంగా సెలబ్రేషన్ చేసుకోవాలని కోరుతూ మాట్లాడినారు.ద

## గోపురాజు పల్లి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న గోపరాజుపెల్లి గ్రామ సర్పంచి సలిగంజి పృధ్వి మీడియాతో మాట్లాడుతూ.
కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా యువకులు గ్రామ ప్రజలు మండల ప్రజలు మంచి వాతావరణంలో సంతోషంగా సెలబ్రేషన్ చేసుకోవాలని.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడినారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...

- బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 31,**జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద




విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్)డిసెంబర్ 31,**కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలో ప్రజల సహకారం తో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ముందుకు వెళతానని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ధ్యేయమని అన్నారు. ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ఆశలు, అవకాశాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలందిస్తానని ఎమ్మెల్యే కూనంనేని స్పష్టం చేశారు

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సుఖ సంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలతో ముందుకు సాగే సంవత్సరం కావాలని కోరారు. ప్రజల మద్దతుతో సిపిఐ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

# టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.



- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 31,** టెట్ పరీక్షలు అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్షలు కావడంతో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్, అధనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యచందన,సంబంధిత శాఖల అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 2026లో 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీలలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలకు మొత్తం 1017 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని కలెక్టర్ వెల్లడించారు.

టెట్ పరీక్షల నిర్వహణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుజాతనగర్ మండలం అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, పాల్వంచ మండలం అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.

పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు అబ్జర్వర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని తెలిపారు.

పరీక్షలు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని కంప్యూటర్లు, నెట్‌వర్క్ కనెక్టివిటీ సక్రమంగా పనిచేసేలా ముందుగానే పరిశీలించాలని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఐటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 3వ తేదీన మాక్ టెస్ట్‌ను అబ్జర్వర్ల పర్యవేక్షణలో నిర్వహించి, అన్ని కంప్యూటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా ధృవీకరించాలని ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించిన అనంతరమే అనుమతించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని, గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.

అభ్యర్థులకు పరీక్షా హాల్ వివరాలు సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సహాయకులను నియమించాలని సూచించారు.

పరీక్షల సమయంలో మెడికల్ క్యాంపులు సిద్ధం చేసి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులను సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముందుగానే జనరేటర్లు, ఇన్వర్టర్లు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని తెలిపారు.

పరీక్ష ప్రారంభానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంటన్నర ముందే చేరుకోవాలని, పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందే గేట్లు మూసివేయాలని తెలిపారు. ఒకసారి గేట్లు మూసిన తరువాత ఎవరికీ లోపలికి అనుమతి ఉండదని, అలాగే పరీక్ష సమయం పూర్తయ్యే వరకు ఎవరినీ బయటకు అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేదా లోపాలు తలెత్తితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టెట్ పరీక్షలు ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించే దిశగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ అనుబోస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, అబ్జర్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో జనవరి 02 న రగ్బీ క్రీడాకారుల, క్రీడాకారిణిల ఎంపిక,



కోచ్ కర్ణం గణేష్, వెల్లడి

**డిసెంబర్ 31 (సి కే న్యూస్) చేగుంట:** చేగుంట / వచ్చే సంవత్సరం జనవరి 02 వ తేదీన చేగుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అండర్ 15 సెమీ టాకిల్, అండర్ 18 టాకిల్ రగ్బీ పోటీలు ఉన్నాయని రబ్బీ కోచ్ కర్ణం గణేష్ రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి ఒక సంయుక్త ప్రకటనలు తెలిపారు, ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారులు, క్రీడాకారిణీలు రెండవ తేదీ ఉదయం 9 గంటల వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం కు రావాలని, అలాగే వారు తమ వెంట బోనాఫైడ్, ఆధార్ కార్డ్, టెన్త్ మెమో జిరాక్స్ కాపీలు,2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని వారు తెలిపారు. అండర్ 15 లో పాల్గొనే క్రీడాకారులు, క్రీడాకారిణీలు 01-01-2011 జన్మించిన వారే ఉండి 2012,2013 వాళ్ళు అర్హులని, అలాగే అండర్ 18 లో పాల్గొనే క్రీడాకారులు క్రీడాకారిణీలు 01-01-2008, 2009, 2010 లో జన్మించిన వారు అర్హులని వారి తెలిపారు. ఈ టోర్నమెంట్ లో సెలెక్ట్ అయినవారు సూర్యాపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.పూర్తి వివరాలకు

9666632023,9573296678
9704240345,8688355456

నెంబర్లలో సంప్రదించగలరనీ తెలిపారు.

## హెడ్మాస్టర్ గోపాల్ రెడ్డి గారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మకూర్ నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**మన ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిపించిన శ్రీ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి గారు నేడు మోత్కూరులో పదవీ విరమణ పొందారు...ఈ సందర్భంగా మోత్కూరులో ఏర్పాటు చేసిన సన్మాన సభలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు పాల్గొని శ్రీ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి చిరు సత్కారం అందజేశారు...

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి,మాజీ గ్రాూజూ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు ఎద్దు వెంకన్న, చెరుకు శ్రీను,పోతగాని మల్లేశం,ఎలగందుల శ్రీను, ఆరె వెంకన్న,గడ్డం హరీష్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

- ప్రత్యేక పోలీసు బృందాల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు.
- డీజే, సౌండ్ సిస్టంలకు అనుమతి లేదు...
- టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఆలపల్లి ఎస్ఐ సోమేశ్వర్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / టేకులపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,**నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. నూతన సంవత్సర వేడుకల నిబంధనలకు సంబంధించి బుధవారం ఆయన ప్రకటనను విడుదల చేశారు. మద్యం మత్తులో రోడ్లపై వేగంగా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టం, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లను ఆర్కెస్ట్రాలను సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి టేకులపల్లి పరిధిలోని 3 సర్కిళ్లలో (టేకులపల్లి, బోడు, ఆళ్లపల్లి ) ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 4 ప్రత్యేక పోలీస్ బృందాల తో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగటం నిషేధించామన్నారు. మైనర్లు, యువకులు బైకు రైడింగులు చేసి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. మైనర్లకు బైకులు ఇచ్చే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎ సై రాజేందర్, బోడు ఎస్ఐ పి. శ్రీనివాసరెడ్డి, ఆలపల్లి ఎస్సై సోమేశ్వర్ పాల్గొన్నారు.

## ఎస్సై హరీష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**డిసెంబర్ 31 (సీ కే న్యూస్) చేగుంట** :అక్బర్ పేట భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, బేగంపేట సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతారం ప్రతాప్, బాల్తే వెంకటేశం, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, భూంపల్లి భీం రావు, దేవర మైపాల్ యాదవ్, తిప్పన బోయిన స్వామి, దమ్మగోని అంజా గౌడ్, దమ్మగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గం ప్రజలకు హ్యాపీ న్యూ ఇయర్ 2026.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు హ్యాపీ న్యూ ఇయర్ 2026 శుభాకాంక్షలు తెలిపిన సి కె న్యూస్ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా బోనగిరి నియోజకవర్గం ఆర్సి ఇన్చార్జ్ గోలనుకొండ బాలరాజు వలిగొండ మండలం మీడియా ద్వారా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపినారు



## సర్పంచ్ గా తండ మంజుల నర్సింహా గౌడ్ గెలుపుతో దుర్గామాతకి మొక్కులు చెల్లించుకున్న జంగులు





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**పల్లెర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా తండ మంజుల నర్సింహా గౌడ్ గెలుస్తే 101 కొబ్బరికాయలు కొడుతా అని దుర్గామాతకి మొక్కులు మొక్కిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తుపుల నాగరాణి జంగులు దంపతులు తండ మంజుల నర్సింహా గౌడ్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు ఈ సందర్భంగా వస్తుపుల నాగరాణి జంగులు దుర్గామాతకి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం వారికీ మరియు మీడియా ప్రతినిధులకు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేసిన ఆత్మకూర్ మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ ఆరోవ వార్డు సభ్యులు మణికాంత్ కాంగ్రెస్ పార్టీ ఏడోవ వార్డు సభ్యులు జ్యోతి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగస్వామి సీనియర్ నాయకులు అంజయ్య ఎల్లయ్య రాములు మచ్చగిరి మల్లేష్ యూత్ నాయకులు రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు బీర్ల ఐలన్న నూతన సంవత్సర గ్రీటింగ్స్



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ ఆజీజ్:**ఆలేరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నూతన సర్పంచులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ ఐలన్న గారు నూతన సంవత్సర గ్రీటింగ్స్ అందజేస్తూ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ స్వీట్ బాక్స్ తో పాటు వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని లెటర్ అందజేయడం జరిగింది ఆత్మకూరు (ఎం) మండలం పరిధిలోని పల్లెర్ల గ్రామ నూతన సర్పంచ్ శ్రీ మతి తండ మంజుల నరసింహ గౌడ్ గారికి ఎమ్మెల్యే గారి పక్షాన వారి వ్యక్తిగత సహాయకులు శ్రీ బలరాం గారు పల్లెర్ల గ్రామానికి విచ్చేసి గ్రీటింగ్స్ మరియు స్వీట్ బాక్స్ ప్రశంస లెటర్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పిటిసి శ్రీ కొడిత్యాల నరేందర్ గుప్త గారు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బత్తిని ఉప్పలయ్య గారు నాయకులు వస్తువులు ఎల్లయ్య సంఘపాక రాజు , తండ గోపీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు వర్కుడుపెల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడుపెల్లి గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా సెక్రెటరీ కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
నూతన సంవత్సరం సందర్భంగా వర్కుడుపెల్లి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంచి వాతావరణంలో సెలబ్రేషన్ చేసుకోవాలని మీడియా ద్వారా ప్రజలను కోరినారు.

## ఏ జేఆర్ సౌజన్యంతో ఆర్థిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.**వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన గొడుగు వెంకటేశ్వర్లు ఆనారోగ్యంతో మరణించడం జరిగింది. చాలా నిరుపేద కుటుంబం కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు అని సమాచారం తెలిసిన వెంటనే ాజీ= ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ మల్లేశ్ గ్రామ నాయకులు, మాజీ ఎంపీటీసీ బండారు ఎల్లయ్య,కొలను రాంరెడ్డి,ఆలేటి కొండల్, మన్నెం వెంకట్ రెడ్డి, వడ్డేమాన్ శ్రీనివాస్, దొడ్డి మురళి, ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ఆలయ మాస్టర్ ప్లాన్ పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ తో సమీక్షించిన మంత్రి తుమ్మల.

- జూలై 23 2027 నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్ల పై సమీక్ష .
- భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలి.
- దశల వారీగా మూడు ఏళ్ళలో విస్తరణ పనులు పూర్తి చేయాలి.
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన.
- కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు.
- దేవాదాయ శాఖ కమీషనర్ కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,**దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. మార్చి 2026 లో శ్రీ రామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో రూ. 34 కోట్లు విడుదల చేయడం తో భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని, ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు (మాస్టర్ ప్లాన్) ముఖ్య మంత్రి ఆమోదం తో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.
భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. బుధవారం హైదరాబాద్ సచివాలయం లో దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ తో ఆలయ విస్తరణ పనులు పై మంత్రి తుమ్మల చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం 1664 లో భక్త రామదాసు నిర్మాణం చేశారు. పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళ లో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.
మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణ కు కావలసిన నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...**

శ్రీ రామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి.

**గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు:**

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమీషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి మరియు గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్, తాగునీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.
2003 లో 2015 లో గోదావరి పుష్కరాలు సమయం లో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు పై ఎండోమెంట్ కమీషనర్ కు మంత్రి తుమ్మల తన అనుభవాలు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉండాలని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల ప్రభుత్వ విధానం వివరించారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా జడ్జి




**ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయం...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,**ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్యు ). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 వాల్ కేలండర్ ను కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయమని అయన అన్నారు. ఈ సందర్భంగా ఐలు కోర్టు పాకెట్ కేలండర్ ను కూడా జిల్లా జడ్జి చేతుల మీదుగా విడుదల చేశారు. కేలండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత,రెండవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ రవి కుమార్ ,మణుగూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సూరెడ్డి,కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి భాగం మాధవ రావు,ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, ఐలు జిల్లా అధ్యక్షులు యమ్.వీ. ప్రసాద రావు ,ఐలు రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు ,కటికం పుల్లయ్య మీసాల వెంకటేశ్వర్లు, ఐలు మహిళా వింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద జి.కే.అన్నపూర్ణ కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రావిలాల రామా రావు, కిలారు పురుషోత్తం రావు,కోర్టు కమిటీ నాయకులు దుంద్రు రమేష్ నంబూరి రామకృష్ణ దూదిపాల రవి కుమార్ తెల్లబోయిన రమేష్ ఉప్పు అరుణ్ పగిడిపల్లి రవి దేశబోయిన రాజేందర్ అభిషేక్ కోర్సా పాపా రావు మణుగూరు కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పోశం భాస్కర్, రామ్మోహన్ భద్రాచం కోర్టు కమిటీ అధ్యక్షుడు బండారు అరుణ్ చంద్ పాల్గొన్నారు..

## నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు పోలీసుల సూచనలు.

- కొత్త సంవత్సరం వేడుకల పై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి...
- భద్రాచలం ఏఎస్పి. విక్రాంత్ కుమార్ సింగ్...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,**





నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని పోలీసు శాఖ ఆకాంక్షిస్తుంది. అందుకుగాను క్రింది సూచనలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించవలసిందిగా కోరడమైనది. హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు..
భద్రాద్రి జిల్లా భద్రాచలం పట్టణం, 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని భద్రాచలం ఏఎస్పి. విక్రాంత్ కుమార్ సింగ్, హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాల ని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. నడిపితే కఠిన చర్యలు తీసుకోబడును. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు.
వాహనాలతో శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు.
తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దని కోరారు. పట్టుబడితే మైనరుపై, వాహనం ఇచ్చిన యాజమానిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.
పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు.పరిమితి మించి డీజే సౌండ్ వాడరాదని, ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్న వారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి వల్ల ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు.
బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం, మహిళలు, పిల్లల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోబడును. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.
నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## వైద్య చికిత్సకోసం వసుధ రూ 10వేలు సహాయం...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,**భద్రాచలంలోని రాధా వైద్యశాలలో అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతున్న భద్రాచలంకు చెందిన ఏ నాగ మల్లేష్ కు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజును నాగ మల్లేష్ అభ్యర్థించారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన ఆయనకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు ను కోరారు. ఈ నేపథ్యంలో భద్రాచలం కు చెందిన వైద్యురాలు అలీనా శాంతి , వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు చేతుల మీదుగా నాగమల్లేష్ కు రూ పదివేల చెక్కును వసుధ ఫౌండేషన్ తరపున భద్రాచలంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు అలిన శాంతి మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేనివ న్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య చికిత్స కోసం వసుధ చైర్మన్ మంతెన వెంకట రామరాజు అందిస్తున్న ఆర్థిక సహాయం ముదావహం అన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ మండల సర్పంచ్ల ఫోరం ఎన్నిక.



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 31.** వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు పనుమటి మమత నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మద్దెల మంజుల నాగరాజు, కొంతం శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శులు ఆవుల నరసింహ, కార్యదర్శులు రాపోలు గోపి మహమ్మద్ సలెహా సలీమ్ సంయుక్త కార్యదర్శి బోడిగే లింగస్వామి,కోశాధికారి మొటే జంగమ్మ లింగస్వామి వీరిని అందరి సంక్షేమంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గోశిక ప్రకాష్ మరణం న్యాయవాద ఉద్యమానికి తీరని లోటు

● ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ గోసిక ప్రకాష్ (52) గోదావరి ఖని ఆకస్మిక మరణం న్యాయవాద ఉద్యమ ఉద్యమానికి తీరని లోటు అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి అన్నారు. ఆయన హఠాన్మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. 2026 జనవరి 30న జరగనున్న తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఏఐఎల్‌యూ అభ్యర్థి, శైలజ ప్రచారం నిమిత్తం గోదావరిఖని నుండి పెద్దపల్లికి వెళుండగా, నిన్న అనగా 30-12-2025న ఆయన తీవ్ర గుండెపోటుతో మరణించారు. ఆయన అంకితభావం గల ఏఐఎల్‌యూ కార్యకర్త. ప్రకాష్ నిబద్ధత కలిగిన ఐలు రాష్ట్ర బాధ్యుడు గా,29-12-2025 సోమవారం నాడు కరీంనగర్ లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. డిసెంబర్ 13 నే ఆయన తండ్రి గోసిక పోషం గారు చనిపోయారూ,ఈయన మరణం ఆయన కుటుంబానికి తీవ్రమైన వేదన, భారం మిగిల్చాయి.

న్యాయవాదుల సమస్యల పై చిత్తశుద్ధితో శ్రీ ప్రకాష్ పనిచేశారు. ప్రకాష్ తన చివరి శ్వాస వరకు న్యాయవాదుల హక్కుల కోసం పనిచేశారు.

ప్రకాష్ మరణం ఏఐఎల్‌యూకు మరియు ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు. ఏఐఎల్‌యూ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ శ్రీ గోసిక ప్రకాష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది. ప్రకాష్ ఆశయాలను కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించగలము అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో (ఐ లు) జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదవ సోమయ్య, అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శులు సీసా శ్రీనివాస్, సూదగాని శ్రీహరి , చింతలరాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి వీధి దీపాలు విస్తరణ: సర్పంచ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :జగన్నాధపురం గ్రామంలో బీసీ కాలనీ పరిధిలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. నూతన సర్పంచ్ పాలకవర్గ సభ్యులు తమ సహకారంతో గ్రామ అభివృద్ధిలో పూర్తి సహకారం తో గ్రామ అభివృద్ధికి పాలుపంచుకుంటామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమానికి. జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న రమేష్. ఉప సర్పంచ్. వార్డు సభ్యులు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం..



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారి సిఫారమేరకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న వారు.

కట్టికర్ల మనీషా కి. లక్ష 16 వేల రూపాయలు.

చింతల రోజా కి లక్ష 16 వేల రూపాయలు. అందజేశారు.

ఈ కార్యక్రమానికి . ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్. ఎంపీడీవో శ్రీనివాసరావు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్కే పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు. మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగర్జున. జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న . చేతుల మీదుగా. కళ్యాణ లక్ష్మి చెక్కులు వారికి అందజేయడం జరిగినది

# గెలిచిన వారే కాదు.. ఓడిన వారూ నా దృష్టిలో సర్పంచులే





● ప్రజల పక్షాన.. ప్రగతి పథాన!
● పాలేరు నియోజకవర్గ సర్పంచులకు మంత్రి పొంగులేటి ఆత్మీయ నీరాజనం
● రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
● అధికారం పోయినా విర్రవీగితే విజ్ఞత నేర్పుతాం
● విపక్షాలకు మంత్రి హెచ్చరిక

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : “పాలేరు నియోజకవర్గంలో వెల్లువెత్తిన ప్రజా చైతన్యం స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించింది. ఈ విజయం అహంకారానికి తావు ఇవ్వకూడదు.. బాధ్యతను గుర్తు చేయాలి. గెలిచిన సర్పంచులు ప్రజల కష్టాల్లో తోడుండాలి. ఎన్నికల్లో గెలిచిన వారే కాదు, స్వల్ప తేడాతో ఓడిన వారు కూడా నా దృష్టిలో సర్పంచులే. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా“ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో పాలేరు నియోజకవర్గ నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ‘ఆత్మీయ సన్మాన సభ‘ అట్టహాసంగా జరిగింది. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులతో పాటు మిత్రపక్షాల నుంచి ఎన్నికైన వారికి మంత్రి పట్టువస్త్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

– ఈ విజయం.. ప్రజా ప్రభుత్వానికి మద్దతు

సభలో మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 134 పంచాయతీల్లో సుమారు 70 శాతం కాంగ్రెస్ మద్దతుదారులు జయకేతనం ఎగురవేయడం శుభపరిణామన్నారు. “మనలో మనకు ఉన్న చిన్నపాటి విభేదాల వల్ల కొన్ని చోట్ల ఇద్దరు ముగ్గురు పోటీ పడటంతో స్వల్ప తేడాతో సీట్లు చేజారాయి. అయినప్పటికీ, పదేళ్లు ఏలిన వారు నేడు వేళ్ల మీద లెక్కపెట్టే స్థాయికి పడిపోయారంటే ప్రజలు ఎవరి వైపు ఉన్నారో స్పష్టమైంది“ అని విశ్లేషించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే తరహా మెరుగైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

– అభివృద్ధిలో కొత్త పుంతలు

“కేంద్రం సాయం లేకున్నా, రాష్ట్ర ప్రభుత్వమే రూ. 22,500 కోట్లతో ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. పాలేరుకు తొలి విడతలో 3,500 ఇళ్లు కేటాయించాం. గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ రెండేళ్లలో ప్రతి గ్రామంలో కంటికి కట్టినట్లు చూపించాం. సీసీ రోడ్లు, డ్రైన్లు, బీటీ రోడ్లు, అగ్రికల్చర్ కనెక్షన్లతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదవాడి ప్రభుత్వంగా గుర్తింపు పొందాం“ అని వివరించారు.

– విర్రవీగితే సహించేది లేదు

ప్రతిపక్షాల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. “గత ప్రభుత్వం కేవలం మాటలతో, ఊహలతో కాలక్షేపం చేసింది. అధికారం పోయినా అహంకారం తగ్గని కొందరు నాయకులకు కాలమే బుద్ధి చెబుతుంది. మాది కక్షపూరిత ప్రభుత్వం కాదు.. కానీ విర్రవీగితే సహించేది లేదు“ అని హెచ్చరించారు. నాయకులు ప్రజలకు దూరం కావొద్దని, ప్రభుత్వం చేస్తున్న పనులను గడప గడపకూ వివరించాలని దిశానిర్దేశం చేశారు. 2025లో తీపి జ్ఞాపకాలు చూశామని, 2026లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో మరిన్ని సంతోషాలు నిండాలని మంత్రి ఆకాంక్షించారు.

– ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ…

పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని సర్పంచులు నిలబెట్టుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి పొంగులేటితో కలిసి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

## మండల ప్రజలకు అరూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.



సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు మంచి వాతావరణంలో సెలబ్రేషన్ చేసుకోవాలని కోరినారు.

## వెల్వర్తి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు హ్యాపీ న్యూ ఇయర్ 2026.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా వెల్వర్తి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు మంచి వాతావరణంలో సెలబ్రేషన్ చేసుకోవాలని కోరినారు.

## గ్రామంలో పచ్చదనానికి పెంపాదించడానికి శ్రద్ధ చేస్తున్న సర్పంచ్ .....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి నర్సరీ కి మొక్కల నాటటానికి ఎర్ర నీల మట్టి టాక్టర్ సహాయంతో తీసుకురావడం దీనిలో ఉసిరి, నేరేడు, వేప, జమ్మి, వెలగ వంటి స్థానిక, ఔషధ మొక్కలు నాటుతారు.గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం.ప్రజలకు వ్యాయామం, సేద తీరడానికి ఒక కేంద్రంగాచేయడం.పర్యావరణసమతుల్యతనుకాపాడటం.గ్రామాలనుసుందరంగా,ఆరోగ్యకరంగామార్చడం .ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మడిపల్లి రామకృష్ణ, రామ్ లక్ష్మణ్ గ్రామపంచాయతీ సిబ్బంది సైదులు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :. చింతకాని మండలకేంద్రంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల పెళ్లికానుకగా ఇస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు భట్టిగారి సిపారస్ మేరకు మంజూరయినా చెక్కులను స్థానిక తహసీల్దార్ అధ్యక్షితన జరిగిన కార్యక్రమం లో చిన్నమండవ గ్రామ లబ్ధిదారులు అన్నేపోగు రాజేశ్వరి, దారేల్లి నాగేంద్ర, షేక్ ఆధాంబీ, లకు ఒక్కొక్కరికి లక్ష నూటపధహారు వేలురూపాయలు చొప్పున చెక్కులు ఇవ్వడం జరిగింది,,,,, ఈ కార్యక్రమంలోముఖ్యం అతిధిగా మండల ాావీజ చైర్మన్ అంబటి గారు, ఎంపీడీఓ గిరాధవర్లు, గ్రామ ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, 1వ వార్డ్ నెంబర్ రామారావు, సీనియర్ నాయకులు మరీదు రామ కిషన్ రావు, గ్రామ ఉపాధ్యక్షులు దోకూపర్తి గోపి, ఎ. నాగరాజు, ఎ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు,,,, అంతేకాకుండా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వనికి, భట్టి కృతజ్ఞతలు తెలియజేసారు..

## కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :తెలంగాణ ఉప ముఖ్యమంత్రి & ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గ సిఫార్సు మేరకు మండల పరిధిలోని రైల్వే కాలనీ గ్రామానికి చెందిన పడిశాల నాగమణికి 2,50,000/- విలువగల చెక్కును మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ &మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి శేషగిరి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో.... రైల్వే కాలనీ గ్రామ ఉప సర్పంచ్ బండి నరేష్, లేతఆకుల గోపయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్కును అందుకున్న లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చింతకాని మండల ప్రజలకు పోలీసుల సూచనలు.

- కొత్త సంవత్సరం వేడుకల పై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి...
- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి డిసెంబర్ 31,**నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని పోలీసు శాఖ ఆకాంక్షిస్తుంది. అందుకుగాను క్రింది సూచనలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించవలసిందిగా కోరడమైనది. హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు..

, 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాల ని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. నడిపితే కఠిన చర్యలు తీసుకోబడును. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు.

వాహానాలతో శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహానాలు సీజ్ చేస్తామన్నారు. అధిక వేగంతో వాహానాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు.

తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దని కోరారు. పట్టుబడితే మైనరుపై, వాహనం ఇచ్చిన యాజమానిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు.పరిమితి మించి డీజే సౌండ్ వాడరాదని, ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్న వారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి వల్ల ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం, మహిళలు, పిల్లల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోబడును. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం,




వాహానాలతో ర్యాలీగా వెళ్లడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# బాధ్యతాయుత విధినిర్వహణతో డిపిఓ గా ఆశాలత ప్రజల మన్ననలు పొందారు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉద్యోగ జీవితం ముగిసినా, అందించిన సేవాభావం చిరస్థాయిగా నిలుస్తుంది
- ఖమ్మం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత ను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో గత 31 సంవత్సరాలుగా డిపిఓ ఆశాలత వివిధ హోదాలలో పనిచేస్తూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

ఎన్ఎస్పీ క్యాంప్‌లోని డి.పి.ఆర్.సి. మీటింగ్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆత్మీయాభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి డిపిఓ దంపతులు ఆశాలత కమల్ రాజ్ లను జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఆశాలత చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలతో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితం అంతటా అంకితభావంతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తెచ్చారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు.

విధినిర్వహణలో నిరంతరం తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యుల సహకారం కూడా ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆశాలత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందభరితమైన భావి జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి బి. శ్రీనివాస్, వెంకటపతిరాజు, రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పోరాట శీలి బోడ సుదర్శన్‌కు ఘననివాళి...




**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.** నిరంతరం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా విద్యార్థి దశ నుండి పోరాటం నిర్వహించిన బోడ సుదర్శన్ మరణం సిపిఐ పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కోనశీనేని సాంబశివరావు అన్నారు.

బుధవారం రోజున వలిగొండ మండలం వేములకొండ గ్రామంలోని మత్స్యద్రి ఫంక్షన్ హాల్లో బోడ సుదర్శన్ సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మరియు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సుదర్శన్ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. అనంతరం కూనశీనేని సాంబశివ రావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ పార్టీకి అంకితభావంతో సేవలందించారని, పార్టీ నిర్మాణం, ప్రజాసమస్యల పై పోరాటాలు, కార్మికరైతు ఉద్యమాల్లో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన జీవితం పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుదర్శన్ చిన్ననాటి నుండే విద్యార్థి సంఘం నాయకునిగా మూడు సార్లు వలిగొండ మండల పార్టీ కార్యదర్శిగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా చేనేత సంఘం కి అనేక సేవలు అందించాలని ఆయన కొనియాడారు. సుదర్శన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. బోడ సుదర్శన్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మరియు వారి కుటుంబానికి రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన మృతికి సంతాపం మరియు వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు, బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోద శ్రీరాములు, కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, ఉప్పల ముత్యాలు, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, ఏశాల అశోక్ చిగుళ్ల లింగం, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఎలగందుల అంజయ్య, ఎల్లంకి మహేష్, పోలేపక యాదయ్య, పులిపలుపుల మల్లేశం, బాలగోని సత్యనారాయణ, బొడిగె సుదర్శన్, దుప్పెల్లి సర్పంచ్ ఎండి జావీద్, కట్ల యాదగిరి, సుద్దాల సాయి కుమార్, బోషానబోయిన బొందయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, అడ్వకేట్ ఉయ్యాల హన్మాత్ గౌడ్, బోడ సుదర్శన్ భార్య సునీత కూతుర్లు నీలిమ, నిఖిత కుటుంబ సభ్యులు తండ్రి యాదగిరి, అన్న అంజయ్య, తమ్ముడు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వన సంరక్షణ సమితి బృందాల ఆర్థికాభివృద్ధి కి చర్యలు
- వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కల్లూరు,** వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, వన సంరక్షణ సమితిని ప్రోత్సహిస్తే, అడవికి మంచి జరుగుతుందని అన్నారు. కనకగిరి, పులిగుండాల తదితర అటవీ ప్రాంతాల్లో 4 నుండి 5 వన సంరక్షణ సమితులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో నుండి గుర్తించిన ఒక సమితిని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు విహారాలకు కోట్లు పెట్టి వెళతారని, మన చుట్టూ విహారానికి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పులిగుండాల, కనకగిరి హిల్స్ సుమారు 35 వేల ఎకరాలకు ఒకే బిట్ గా అటవీ ప్రాంతం విస్తరించివుందని తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో బాగుందని, విదేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల రేంజ్ లో వీటిని తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు.

అడవులను రక్షించుకుంటూ, వన్యప్రాణులను కాపాడుకుంటూ, వినోదానికి, గిరిజనులకు ఉపయోగ పడి, లబ్ది కలిగే విధంగా ప్రోత్సహిస్తూ ప్రణాళిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్యాచరణకు కావాల్సిన నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అటవీ పరిరక్షణ చాలా అవసరమని, అటవీ పరిరక్షణలో పౌరులుగా మన అందరిపై బాధ్యత ఉందని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 13 లక్షల వ్యయంతో వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని నిర్మించి,ప్రారంభించుకున్నామన్నారు. 35 వేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కబ్జా, ఆక్రమణ నుండి కాపాడడంలో వన సంరక్షణ సమితి పాత్ర కీలకంగా ఉందన్నారు. వన సంరక్షణ సమితి ఆర్థికాభివృద్ధి కి జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహకారం ఇస్తామన్నారు. కనకగిరి, పులిగుండాల, నీలగిరి పార్క్ లలో వారాంతం గడిపేలా అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అడవులు, చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో అవసరమన్నారు. చెట్ల పెంపకం, వన సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పులిగుండాల, కనకగిరి హిల్స్ ప్రాంతాలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తే, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

అంతకుముందు మంత్రి పులిగుండాల ఎకో టూరిజం విహారానికి రెండు వాహనాలను ప్రారంభించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా పంపిణీ జ్యూస్, సబ్బులు, విస్తరాకులు తయారీ యూనిట్లను వన సంరక్షణ సమితిలకు అందజేశారు. వన సంరక్షణ సమితి సభ్యులను మంత్రి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఎఫ్ డిఓ మంజుల, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన తాసిల్దార్ బాబ్జి ప్రసాద్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన నారపోగు మనీషా కు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణి చేసిన ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు మరియు మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆళ్ల మణెమ్మ నాయకులు ఆళ్ల రవీందర్, ఆళ్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం గ్రామంలో ఇందిరా మహిళ శక్తిలో భాగంగా ఇందిరా మహిళా డైరీ అవగాహన సదస్సు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండల పరిధిలో రామకృష్ణాపురంగ్రామములో ఇందిరా మహిళ శక్తి లో భాగంగా

ఇందిరా మహిళ డైరీ అవగాహన సదస్సు ఏపిఎం.నాగ పుల్లారావు అధ్యక్షతన నిర్వహించినారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గాది నాగలక్ష్మి. ఉప సర్పంచ్. గాదెరామారావు.డి ఆర్ డి ఓ.అడిషనల్ పిడి శ్రీ మతి జయశ్రీ హాజరైనారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అడిషనల్ పిడి జయశ్రీ మేడం మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా మన మధిర నియోజకవర్గంలో చేపట్టిన ఇందిరా మహిళ డైరీ పథకాన్ని ప్రతి ఒక్క మహిళా సంఘం సభ్యురాలు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినారు కావున ప్రతి ఒక్క మహిళ సంఘ సభ్యురాలు ఈ పథకంలో సభ్యులుగా చేరి సబ్సిడీతో కూడినటువంటి రెండు గేదెలను ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుంది అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ గేదల కోసం ఉపాధి హామీపథకం ద్వారా షెడ్లు నిర్మించుకోవాలని సూచించడం జరిగినది ఇందిరా డైరీ గురించి ప్రతి సభ్యురాలు అర్థమయ్యే విధంగా వివరించినారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ శ్రీమతి గాది నాగలక్ష్మి..మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రతి మహిళా సంఘ సభ్యురాలు పొదుపు, అప్పులు క్రమం తప్పకుండా చెల్లించాలని మహిళా సంఘాల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మన గ్రామ మహిళా సంఘ సభ్యులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎస్ఇఆర్పి. కార్యక్రమాలన్నీ సక్రమంగా ప్రతినెలా క్రమం తప్పకుండా అమలు చేసిన మహిళా సంఘాలకు తన సొంతంగా వెయ్యి రూపాయలు ప్రతినెల ప్రోత్సాహంగా అందిస్తానని ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా సంఘ భవనం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మార్చి 8న జరిగే మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందామని తెలియజేసినారు


ఏపిఎం నాగ పుల్లారావు మాట్లాడుతూ గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని అందుకు ఆర్థిక సహాయము అప్పుగా రెండు లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని అలాగే కోళ్ల పెంపకం చేపట్టాలని

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా తయారు చేసినటువంటి పదార్థాలకు ,వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం మన ఖమ్మంలో మహిళా మార్ట్ ద్వారా అందిస్తామని తెలియజేసినారు

ఈ కార్యక్రమానికి గ్రామములో ఉన్నటువంటి మహిళా సంఘ సభ్యులు సేర్పు.డైరెక్టర్ గ్రామ ఉపసర్పంచ్.గాధె రామారావు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తిరుపతి గోవిందరావు. బాబు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సెక్రెటరీ మురళి డైరీ సిసి ఝాన్సీ ఏపీఓ నరసింహారావు సీసీలు అనురాధ. ఐకెపి సిబ్బందిపాల్గొన్నారు

# గ్రామ పంచాయతీకి నూతన వీధి దీపాలు ఏర్పాటుచేసిన సర్పంచ్ ఆళ్ల మణెమ్మ.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :సీతంపేట గ్రామంలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేపిస్తున్న గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి . ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబెర్ రామ్ ప్రసాద్ మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జుజ్జులరావుపేట మాజీ సర్పంచ్ ....
## మాజీ ఎంపీటీసీ కారు దిగి కాంగ్రెస్ బాట!

- ఎన్నికలు ముగిసినా ఆగని చేరికల జోరు.. హస్తం గూటికి 45 కుటుంబాలు
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిక



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి :** పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినా బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. తాజాగా కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నేతలే గట్టి ఎదురుదెబ్బ ఇచ్చారు. మాజీ సర్పంచ్ పడిశాల గోపి, మాజీ ఎంపీటీసీ బారి నాగేశ్వరరావు తమ అనుచర వర్గంతో కలిసి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ బాట పట్టారు. ప్రధాన నేతల మూకుమ్మడి వలస కంచర్ల జీవన్ రెడ్డి నాయకత్వంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి శ్రీరాముల రాము, మల్లెబోయిన వీరభద్రం, పడిశాల మహేష్ సహా దాదాపు 45 కుటుంబాలు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. గ్రామంలో ఆ పార్టీకి వెన్నెముకగా ఉన్న నేతలే ఒక్కసారిగా పార్టీ వీడటంతో జుజ్జులరావుపేటలో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే తమను కాంగ్రెస్ వైపు నడిపించాయని ఈ సందర్భంగా పడిశాల గోపి, నాగేశ్వరరావు పేర్కొన్నారు. "ప్రజల పక్షాన నిలిచే నాయకత్వమే మాకు ముఖ్యం.. అందుకే కాంగ్రెస్‌లో చేరాం" అని వారు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పట్టున్న నాయకులు హస్తం గూటికి చేరడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికారు.

## పులిగుండాలను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం : మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి** కల్లూరు : అడవుల సంరక్షణ, అభివృద్ధిలో వన సంరక్షణ సమితుల (వీఎస్ఎస్) పాత్ర కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్తు ఆవరణలో నూతనంగా నిర్మించిన వీఎస్ఎస్ సమావేశ మందిరాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కనకగిరి, పులిగుండాల అటవీ ప్రాంతం సుమారు 35 వేల ఎకరాల్లో విస్తరించి ఉందన్నారు. విదేశాల్లోని పర్యాటక ప్రాంతాలకు దీటుగా వీటిని అభివృద్ధి చేసే అవకాశం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అడవులను కాపాడుకుంటూనే, స్థానిక గిరిజనులకు లబ్ధి చేకూర్చేలా ఎకో-టూరిజం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వన సంరక్షణ సమితుల ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఒక సమితిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అనంతరం పులిగుండాల విహార యాత్ర కోసం రెండు వాహనాలను ప్రారంభించి, సమితి సభ్యులకు కుటీర పరిశ్రమల యూనిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాప్యంపై మంత్రి పొంగులేటి అసహనం

- రెండు నెలల్లో పూర్తికావాలని ఆదేశం
- పేరువంచ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ



**సికె న్యూస్ ప్రతినిధి కల్లూరు :** ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగడంపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గతంలో కంటే విద్యార్థుల సంఖ్య తగ్గడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, అధికారుల పనితీరును ప్రశ్నించారు. ప్రహారీ గోడ సహా పెండింగ్‌లో ఉన్న పనులన్నీ రెండు నెలల్లోగా పూర్తి కావాలని, నిర్లక్ష్యం వహిస్తే కుదరదని స్పష్టం చేశారు. తాను మళ్లీ వచ్చేసరికి పనులు పూర్తికావాలని గడువు విధించారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచేలా అందరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## వైరా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బాదావత్ హాథిరాం నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ వైరా నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైరా నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హాతిరాం నాయక్ వైరా నియోజకవర్గ ప్రజలు అధికారులు అనధికారులు రైతులు కార్మికులు కర్షకులు యావన్ నూతన సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మీ సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరాం నాయక్



## నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జూలూరుపాడు మండల ప్రజలకు పోలీసుల సూచనలు.



- కొత్త సంవత్సరం వేడుకల పై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి...
- జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధావత్ రవి

**సి కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ డిసెంబర్ 31,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని పోలీసు శాఖ ఆకాంక్షిస్తుంది. అందుకుగాను క్రింది సూచనలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించవలసిందిగా కోరడమైనది. హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు..

, 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాల ని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. నడిపితే కఠిన చర్యలు తీసుకోబడును. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు.

వాహనాలతో శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు.

తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దని కోరారు. పట్టుబడితే మైనరుపై, వాహనం ఇచ్చిన యాజమానిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు.పరిమితి మించి డీజే సౌండ్ వాడరాదని, ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్న వారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి వల్ల ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం, మహిళలు, పిల్లల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోబడును. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి హెచ్చరించారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**డిసెంబర్ 31 (సీ కే న్యూస్) చేగుంట**

చేగుంట / చేగుంట మండల ప్రజలకు,పొలంపల్లి గ్రామ ప్రజలకు వివిధ పార్టీల నాయకులు సంఘాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, మీ జీవితాలలో కొత్త వెలుగులు ఉండాలి సంతోషంగా జీవిస్తూ అయ్యారోగ్యాలతో ఉంటూ కుటుంబతో ఉండాలని వారు కోరారు, చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్,



## ఎంగిన పాలెం గ్రామపంచాయతీ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎంగనపాలెం సర్పంచ్ ఆంగోత్ రామారావు

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి

**బాధావత్ హాథిరాం నాయక్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంలోని వెంగన్నపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఆంగోత్ రామారావు ఎంగిన పాలెం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎంగనపాలెం గ్రామ ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని సుఖశాంతులతో గడపాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని నన్ను ఎనుతట్టి నాకు మద్దతు ఇచ్చి ఎంగిన పాలెం సర్పంచిగా గెలిపించిన ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎంగను పాలెం గ్రామపంచాయతీ ప్రజల శ్రేయోభిలాషి సర్పంచ్ మీ ఆంగోత్ రామారావు

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

- జూలూరుపాడు పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు.
- డీజే, సౌండ్ సిస్టంలకు అనుమతి లేదు...
- జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి



**సీ కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ డిసెంబర్ 31,**

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి అన్నారు. నూతన సంవత్సర వేడుకల నిబంధనలకు సంబంధించి బుధవారం ఆయన ప్రకటనను విడుదల చేశారు. మద్యం మత్తులో రోడ్లపై వేగంగా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టం, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లను ఆర్కెస్ట్రాలను సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి జూలూరుపాడు మండల పరిధిలోనిస్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగటం నిషేధించామన్నారు. మైనర్లు, యువకులు బైకు రైడింగులు చేసి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. మైనర్లకు బైకులు ఇచ్చే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి ఎస్సై బాధావత్ రవి పోలీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**సీ కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ డిసెంబర్ 31,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ ప్రజలకు వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సుఖ సంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వైరామాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు రాములు నాయక్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలతో ముందుకు సాగే సంవత్సరం కావాలని కోరారు. ప్రజల మద్దతుతో మరింత బలోపేతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ స్పష్టం చేశారు